
హితబోధ



# సండే స్కూల్ పాఠాలు

శ్రీమతి ఫ్రాన్సిస్ ఫాంటెన్



# కాపీరైట్

**హితబోధ సండే స్కూల్ పాఠాలు**:
**రచయిత**: శ్రీమతి ఫ్రాన్సిస్ ఫౌంటెన్
**అనువాదం**: శ్రీమతి జి. విజయ లక్ష్మి
**కాపీ టైపిస్ట్**: శ్రీ వై. దివాకర్ రెడ్డి

**యాక్టివిటీ**: శ్రీమతి రూత్ ఫౌంటెన్ (UK)
**అనుసరించి చేసినవారు**: శ్రీమతి వై. మెర్సీ దీప్తి (ఇండియా)

**కవర్ డిజైన్ & యాక్టివిటీ ఎడిటింగ్**: గ్రేస్ డిజైన్ స్టూడియో, హైదరాబాద్.
(వెబ్‌సైట్: www.itsgdstudio.com)

కాపీరైట్ నోటీసు:

* వాణిజ్య ప్రయోజనాల కోసం ముందుగా పబ్లిషర్ దగ్గర నుండి వ్రాతపూర్వక అనుమతి లేకుండా ఈ ప్రచురణ లోని ఏ భాగం కూడా, ఎటువంటి రూపంలో అంటే - ఫోటో కాపీ, రికార్డింగ్, ఎలక్ట్రానిక్ మరియు ఏ ఇతర పద్ధతుల ద్వారా తిరిగి ప్రచురించడం గాని, పంపిణీ చేయడం గాని, ప్రసారం చేయడం గాని చేయకూడదు.

* వాణిజ్యేతర ప్రయోజనాల కోసం, ఈ ప్రచురణలో ఉన్న మెటీరియల్ ని ఎలాంటి మార్పులు చేయకుండా ఉచితంగా పంపిణీ చేయవచ్చు.

హితబోధ ( hithabodha.com ), భారతదేశం ద్వారా ప్రచురించబడింది.
©Mayflower Christian Bookshop వారి అనుమతితో,
స్ప్రింగ్ రోడ్ ఎవాంజెలికల్ చర్చి,
సౌతాంప్టన్, UK.
అన్ని హక్కులు ప్రత్యేకించబడ్డాయి.

# ఉపాధ్యాయులకు ఉపదేశము

సండే స్కూల్ విద్యార్థులకు బోధిస్తున్న ఒక టీచర్ ద్వారా ఈ బైబిల్ పాఠాలు వ్రాయబడ్డాయి. టీచర్లు ఎవరి పద్ధతిలో వారు బోధించినప్పటికి, ఇవి వారి సిద్ధపాటులో ఎంతగానో సహాయపడాలి అని మా ప్రార్థన.

**పాఠ్య భాగము వివరణ యొక్క లక్ష్యం**:

* బైబిల్ లో వ్రాయబడిన భాగాలను వివరముగా తెలియజేస్తూ, వాటికి ఇతర వాక్యభాగాలతో గల సంబంధమును తెలుపుట.
* పిల్లల మధ్య పరిచర్య చేయనివారు కూడా సులభమైన రీతిలో బోధించుటకు సహాయపడుట.
* చిన్న పిల్లలకు బైబిల్ లోని ప్రదేశాలు, పరిస్థితులు, వ్యక్తుల గురించిన పూర్తి సమాచారాన్ని బోధించుట. కానీ బైబిల్ లో లేని విషయాలను ఇది ఖచ్చితమైనవి అని ఎంత మాత్రము బోధించ కూడదు. అటువంటి సమయాలలో "బహుశా, కాబోలు ,ఊహించ వచ్చు, ఉండవచ్చు అను కొనవచ్చు" అనే పదాలను వాడాలి. ఉదాహరణ: గొర్రెల కాపరి ఎంతో సంతోషంగా పాటలు పాడుతూ గొర్రెలను మేపుతూ ఉండవచ్చు.
* ప్రతి పాఠం యొక్క ఉద్దేశము,లక్ష్యం, ముఖ్యాంశములను గురించి వివరించడం మంచిది.

**పాఠములను బోధించుటకు సిద్ధపాటు**:

* మీరు చెప్పబోయే పాఠ్య భాగము ముందుగా మీ హృదయాలకు ఆశీర్వాదకరంగా ఉండునట్లు ప్రార్థించండి. వారము మొదటి రోజు నుండే మీరు సిద్ధపడితే బాగుంటుంది అని సూచన.
* సూచించబడిన బైబిల్ భాగాలను, వచనాలను తప్పకుండా చదవండి. పాఠంలోని ప్రధానమైన విషయాలు, ముఖ్య సందేశముల మీద ఎక్కువ దృష్టి ఉంచండి.
* మీరు సిద్ధపడుతున్న సమయములో క్రింది విషయాలు గుర్తుంచుకోవడం మంచిది.
    - పిల్లల వయస్సు
    - బైబిల్ పట్ల వారికి ఉన్న జ్ఞానం
    - క్రైస్తవ సిద్ధాంతాల పట్ల వారికి ఉన్న అవగాహన
* పాఠ్యభాగము లను ఎక్కువ సార్లు చదవడం వలన క్లాసులో మీ నోట్స్ పిల్లల ముందు చూడవలసిన అవసరం ఉండదు
* పిల్లలు శ్రద్ధగా, ఆసక్తిగా వినడానికి కొన్ని బొమ్మలు పెయింటింగ్స్ వాడితే మంచిది.

**పాఠములను బోధించు విధానము**:

* సండే స్కూల్ కు వారి బైబిల్ ను తెచ్చుకొన వలసినదిగా పిల్లలను ప్రోత్సహించండి. వారి ముందు మీ బైబిల్ తెరచి ఉంచడం మంచిది. పిల్లల వయస్సు ఆధారంగా ఒకటి లేదా రెండు వచనాలు మాత్రం చదివించండి.
* పిల్లలు అర్థం చేసుకునే శక్తిని అనుసరించి స్పష్టంగా, వివరంగా, సులభంగా బోధించండి. ఎక్కువ సమయం పిల్లలకు ఏకాగ్రత ఉండదు అని గుర్తుంచుకోండి.
* ముందు పాఠాలలో నేర్చుకున్న విషయాలను తిరిగి గుర్తు చేయడం మంచిది.
* క్రైస్తవ విశ్వాసానికి పునాది వంటి సత్యాలను వారికి మరల మరల గుర్తు చేయండి.
    - ఉదాహరణ: బైబిల్ సత్యమైనది
    - యేసుప్రభువు నిజమైన దేవుడు

- మిమ్మల్ని ప్రశ్నలు అడగడం ద్వారా వారికి ఉన్న సందేహాలు అనుమానాలు
- పోగొట్టుకోవడానికి ప్రోత్సహించండి.

* పిల్లలకు ఉన్న భయాలు, ఆందోళనలు, సమస్యలు మీతో భయం లేకుండా చెప్పగలిగిన స్వేచ్ఛ వారికి కలిగించండి. వారి పట్ల ప్రేమను శ్రద్ధ కనపరచండి.

* ప్రార్థనతో మీ క్లాస్ ను ముగించండి.

# విషయాలు

1. Series 4: మోషే, ఇశ్రాయేలీయుల చరిత్ర గురించి పరిచయము . . . . . . . . . . . . . . . 1
2. ఇశ్రాయేలీయులు ఎర్రసముద్రమును దాటుట . . . . . . . . . . . . . . . . . . . . . . . . 2

## అధ్యాయము 1: Series 4: మోషే, ఇశ్రాయేలీయుల చరిత్ర గురించి పరి-చయము

దేవుడు అబ్రాహాముకు చేసిన వాగ్దానాలు నెరవేరు సమయం వచ్చింది. అబ్రాహాము సంతానము ఐగుప్తు దేశములో అధికంగా విస్తరించింది. దేవుడు వాగ్దానము చేసిన కనాను దేశానికి ఇశ్రాయేలీయులు తిరిగి వెళ్ళవలసిన సమయం వచ్చింది. ఐగుప్తు దేశము నుండి కనాను దేశమునకు ఇశ్రాయేలీయులు చేసిన ప్రయాణం ఎంతో ఆసక్తికరమైనది.

ఇశ్రాయేలీయులను పంపించుమని మోషే ఫరోను అడగడం ద్వారా మన పాఠములు ప్రారంభమై మోషే మరణముతో పూర్తి అవుతాయి. మోషే జీవితంలోని 40 సంవత్సరములు ఇందులో చాలా విపులంగా గా వివరించబడ్డాయి. ఈ విషయాలన్నీ మోషేచేత వ్రాయబడ్డాయి.

ఐగుప్తు దేశం మీద పది తెగుళ్ళు, ఎర్ర సముద్రమును పాయలుగా చేయుట, మన్నా కురిపించుట, బండలో నుండి నీరు పంపుట వీటన్నింటిలో దేవుడు వారికి తోడుగా ఉండి నడిపించాడు అని మనము గ్రహించవచ్చు.

ఏ విధముగా జీవించాలి అనే విషయాన్ని దేవుడు పది ఆజ్ఞల ద్వారా మోషేకు వివరించాడు. కాని ఇశ్రాయేలీయులు దేవుని ఆజ్ఞలను అనేకమార్లు అతిక్రమిస్తూ, ప్రభువును విశ్వసించని వారుగా ఉన్నారు. వారి అవిధేయత వలన 40 సంవత్సరములు వారు అరణ్యములోనే తిరుగులాడ వలసి వచ్చింది. మోషే తన మరణానికి ముందు కూడా ప్రభువుకు విధేయులుగా ఉండమని ఇశ్రాయేలీయులను హెచ్చరించాడు. మోషే మంచి నాయకుడు, కానీ కాదేషు దగ్గర చూపిన అవిధేయత వలన వాగ్దాన దేశములోనికి ప్రవేశించ లేకపోయాడు.

ఈ పాఠాలన్నింటిలో దేవుని స్వభావమును, ఆయన ఆజ్ఞలు కట్టడలు గురించి మనము తెలుసుకుంటాము.

* దేవుని నమ్మకత్వం - తన జనులకు చేసిన వాగ్దానములు నెరవేర్చుట (1వ పాఠము)
* దేవుని శక్తి - తెగుళ్ళు - ఎర్ర సముద్రమును దాటించుట (2, 4 పాఠములు)
* దేవుని ప్రేమ, వాత్సల్యము - అరణ్యములో అవసరములు తీర్చుట (5, 6 పాఠములు)
* దేవుని పరిశుద్ధత - సీనాయి పర్వతం (7, 8 పాఠములు)
* దేవుని కోపము - పాపమును శిక్షించుట (9, 10 పాఠములు)
* దేవుని దయ - పస్కా పండుగ, సర్పమును పైకి ఎత్తుట (3,11 పాఠములు)

ప్రభువు యొక్క అద్భుత కార్యాలను చూచే ఆధిక్యత ఇశ్రాయేలీయులకు దొరికింది. ఇశ్రాయేలీయులు ఇవన్నీ చూచి ప్రభువును ప్రేమించడానికి బదులుగా ఎంతగానో తిరగబడటం మనము చూస్తాము. మానవ హృదయము యొక్క చెడుతనము దీనిని బట్టి గ్రహించవచ్చు.దేవుడు మన యెడల చూపిస్తున్న ప్రేమకు ప్రతిగా మనము ఎంతో విధేయులమై జీవించాలి అని పిల్లలకు నేర్పించాలి. దేవుని గురించి తెలిసి కూడా ఆయన నుండి దూరముగా వెళ్లడం ఎంతో భయంకరమైన విషయం.

# అధ్యాయము 2:   ఇశ్రాయేలీయులు ఎర్రసముద్రమును దాటుట

నిర్గమ 12:37- 51; 13 17-15: 21 కీర్తన 106: 8-12; హెబ్రీ 11:29

**ఉద్దేశము**: దేవుడు సర్వశక్తిమంతుడు కనుక ఏదైనా చేయగలడు అని చూపుట.

**ముఖ్యాంశము**: సాలెగూడులో చిక్కుకున్న పురుగును మీరు ఎప్పుడైనా చూసారా? ఆ పురుగును చూసి మనకు బాధ కలిగితే ఆ గూటిని చేతితో పాడుచేసి ఆ పురుగును బయటకు తీస్తాము. కొన్నిసార్లు ఆ పురుగును చంప చూచిన సాలె పురుగును చంపుతాము కూడా. దేవుడు అనేకమైన తెగుళ్ళు ఫరో మీదికి ఐగుప్తీయుల మీదికి పంపి ఇశ్రాయేలీయులను ఫరో అధికారం నుండి విడిపించిన విషయాలు మనము చూశాము. దేవుని శక్తి ముందు అవి గొప్ప విషయాలేమీ కావు . ఫరో తనను గురించి తాను ఎంతో గొప్ప రాజుగా తలంచినప్పటికీ, అన్నిటినీ మించిన తన మహా శక్తిని, బలాన్ని దేవుడు ఫరో ఎదుట, ఐగుప్తీయుల ఎదుట ఇశ్రాయేలీయుల ఎదుట రుజువు పరిచాడు. దేవుడు పదవ తెగులు పంపిన తర్వాత ఫరో ఇశ్రాయేలీయులను ఐగుప్తు విడిచి వెళ్ళమని త్వరపెట్టాడు.తమ వస్తువులన్నింటిని తీసికొని ఇశ్రాయేలీయులు అర్ధరాత్రి త్వరపడి ఐగుప్తునుండి బయలుదేరారు.

**ప్రయాణము**: ఇశ్రాయేలీయులు అందరు పట్టణం వెలుపల సమూహముగా కూడుకుని ఉండవచ్చు. స్త్రీలు, పిల్లలు కలసి వారు సుమారుగా 20 లక్షలమంది ఉండవచ్చు (నిర్గమ.12:37). వారి వస్తువులు గొర్రెలు పశువులు అన్నీ కలిసి పెద్ద గుంపు ఐగుప్తు నుండి బయలుదేరుటకు సిద్ధంగా ఉంది. ఫరో దాసత్వము నుండి చివరకు బయటకు రాగలిగినందుకు ఇశ్రాయేలీయులు ఎంతగానో సంతోషించి ఉంటారు. ఎటువైపు వెళ్ళాలి అని వారికి ఎలా తెలుస్తుంది? ఐగుప్తు నుండి వారిని వెలుపలికి నడిపించిన దేవుడు వారిని ఎలా విడిచిపెడతాడు? ప్రభువు వారి ప్రయాణానికి ఒక మార్గాన్ని ఏర్పరిచాడు (నిర్గమ. 13:21). పగటివేళ ప్రయాణించుటకు మేఘస్తంభమును ప్రభువు వారికి నీడగా ఇచ్చాడు. వారు దానిని వెంబడిస్తూ ప్రయాణించాలి. ఆ మేఘస్తంభములో ప్రభువు ఉండి వారిని నడిపించ సాగాడు. రాత్రివేళ అది అగ్ని స్తంభము గా మారి చీకటిని పోగొట్టి వెలుగును ఇచ్చునట్లు వారితో వుండేది. మేఘస్తంభమును, అగ్ని స్తంభము చూచినప్పుడు ప్రభువు తమతో కూడా ఉన్నాడు అని ఇశ్రాయేలీయులు ధైర్యాన్ని పొంది ఉంటారు.

**ఫరో తన మనస్సు మార్చుకొనుట**: కానీ ఫరో మనసులో ఒక క్రొత్త ఆలోచన మొదలైంది. తన సేవలో బానిసలుగా ఉండకుండా ఇశ్రాయేలీయులను పంపి వేసినందుకు ఎంతగానో బాధపడ్డాడు. తమకు పనిచేయుటకు ఇప్పుడు ఎవరూ లేరు. ఇశ్రాయేలీయులు తన దాసత్వము క్రింద ఉన్నవారు కనుక వారిని కనుగొని, తరిమి పట్టుకొని బలవంతముగా తిరిగి తీసుకొని రావాలి అని నిశ్చయించుకున్నాడు. దేవుని అద్భుతమైన కార్యాలు, సూచక క్రియలు చూచిన తరువాత కూడా ఫరో హృదయము ఇంకా కఠినంగానే ఉండటం ఎంత ఆశ్చర్యం! వెంటనే ఫరో తన సైన్యాధిపతులను సమకూర్చుకున్నాడు. అతడు 600 గుర్రపు రథములను, గుర్రపు రౌతులను, తన జనులను తీసుకుని వారిని తరుముటకు బయలుదేరాడు. ( నిర్గమ. 14:9). వారు వేగముగా ఇశ్రాయేలీయులు ప్రయాణం చేస్తున్న దారిలో ముందుకు వెళ్తూ వారిని వెంబడించారు. ఇశ్రాయేలీయులను ఎలాగైనా ఐగుప్తునకు తీసుకొని వచ్చుటకు ఫరో ప్రయత్నిస్తున్నాడు.

**ఇశ్రాయేలీయులు చిక్కుకొనుట**: ఇశ్రాయేలీయులు మేఘస్తంభము ద్వారా నడిపించబడి ఎర్ర సముద్రం దగ్గరకు చేరుకున్నారు. ఇశ్రాయేలీయులు తమ వెంట వచ్చుచున్న ఫరో రథములను, రౌతులను, ఐగుప్తీయులను చూచి ఎంతో భయపడిపోయారు. వారు తమను పట్టుకొనుటకు వస్తున్నారు అని ఇశ్రాయేలీయులు గ్రహించారు. ఎంతో క్లిష్టమైన పరిస్థితి! వారు రెండు ప్రక్కల పర్వతములు అరణ్యము, ఎదుట ఎర్ర సముద్రము వెనుక ఐగుప్తీయులతో చిక్కుపడిపోయారు. వారికి తప్పించుకొనుటకు మార్గము లేదు. ఇప్పుడు ఏమిచేయాలి? వారు దేవునికి మొరపెట్టారు కానీ కొందరు మోషే పై సణగడం మొదలుపెట్టారు. వారు మోషేను-''ఐగుప్తులో సమాధులు లేవని ఈ అరణ్యములో చంపుటకు మమ్మును రప్పించితివా, మమ్మును ఐగుప్తులో నుండి బయటకు రప్పించి ఇట్లు చేయడం న్యాయమా 'అని ప్రశ్నించారు. అప్పుడు మోషే వారితో-'' భయపడకుడి ప్రభువు మీకు నేడు కలుగజేయు రక్షణను మీరు ఊరక నిలుచుండి చూడుడి. మీరు నేడు చూచిన ఐగుప్తీయులను ఇకమీదట మరి ఎన్నడును చూడరు'' అని వారిని ధైర్య పరిచాడు. ప్రభువు వారి పక్షమున యుద్ధము చేయబోతున్నాడు కనుక వారు మౌనముగా ఆయన కార్యాలు చూడాలి అని మోషే

వారికి తెలిపాడు.

**దేవుని అద్భుతమైన శక్తి**: దేవుడు మోషే చేయవలసిన పనిని వివరించాడు . ఎర్ర సముద్రం రెండుగా చేసి ఇశ్రాయేలీయులను దాటించుమని దేవుడు మోషేతో చెప్పాడు. అప్పుడు అందరూ తనను మహిమ పరుస్తారు అని చెప్పాడు. కానీ ఐగుప్తీయులు తమను పట్టుకొనుటకు ముందే ఇశ్రాయేలీయులు ఎలా సముద్రమును దాటగలరు? ఫరో రథములు ఎంతో వేగంగా వస్తూ ఉన్నాయి కనుక త్వరలో వారిని కలుసుకుంటారు. దేవుడు ఏ విధముగా వారిని ఈ ప్రమాదం నుండి తప్పించగలడు? దేవుడు గొప్ప అద్భుతాన్ని చేశాడు. ఇశ్రాయేలీయులకు ముందుగా నడచుచున్న మేఘస్తంభము వెనుకకు పోయి వారికి, ఐగుప్తీయులకు మధ్య అడ్డుగా నిలిచింది. ఆ మేఘము ఐగుప్తీయులకు చీకటిని కలుగజేసింది కానీ ఇశ్రాయేలీయులకు అగ్ని స్తంభము గా ఉండి వెలుగును ఇచ్చింది. ఆ రాత్రి అంతయు ఐగుప్తీయుల సేన ఇశ్రాయేలీయులను సమీపించ లేకపోయింది. ఆ సముద్రమును దాటుటకు వారికి వెలుగు అవసరమై ఉన్నది అని దేవునికి తెలుసు. మోషే దేవుని మాట చొప్పున తన చేతి లోని కర్రను ఎత్తి సముద్రం వైపు చాపాడు. అప్పుడు ప్రభువు ఆ రాత్రి అంతా బలమైన తూర్పుగాలిచేత సముద్రమును తొలగించి దానిని ఆరిన నేల గా చేశాడు. నీళ్లు విభజింపబడగా ఇశ్రాయేలీయులు సముద్రము మధ్యను ఆరిన నేల మీద నడిచి పోయారు. ఆ నీళ్లు వారి కుడి ఎడమ ప్రక్కల గోడవలె నిలిచాయి. వారు నడుస్తున్నప్పుడు వారి కాళ్ళకు నీరు కూడా తగలలేదు. ఎంత అద్భుతమైన విషయం! సమస్తము సృష్టించిన దేవుడు మాత్రమే అటువంటి గొప్ప కార్యాలు చేయగలడు .

**దేవుని ఆఖరి శిక్ష**: ఆ రాత్రి అంతయు ఇశ్రాయేలీయులు తమ పశువులతో కలసి ప్రయాణం చేశారు. అయితే వేకువజామున ప్రభువు ఐగుప్తీయులకు, ఇశ్రాయేలీయులకు నడుమ ఉంచిన మేఘస్తంభము తొలగించాడు. జరుగుతున్న దానిని చూచి నప్పటికి ఫరో, అతని సేవకులు వారిని తరుముట మానలేదు. వారు అలాగే తరుముతూ సముద్రం మధ్యకు చేరుకున్నారు. అప్పుడు దేవుడు వారిని కలవరపరచి, వారి రథచక్రములు ఊడిపడినట్లు చేశాడు. వారు బహు కష్టపడి ఆ రథములను తోలసాగారు. అప్పుడు వారు దేవుడు తమకు చేయుచున్న దానిని గ్రహించి అక్కడ నుండి పారిపోవుటకు ప్రయత్నించసాగారు. ఇశ్రాయేలీయుల దేవుడు తమకు విరోధముగా కార్యములు జరిగిస్తున్నాడు అని అర్థం చేసుకున్నారు. అప్పుడు ఐగుప్తీయుల మీదికి, వారి రథములమీదికి, వారి రౌతుల మీదికి నీళ్లు తిరిగి వచ్చునట్లు సముద్రము మీద చేయి చాపుమని దేవుడు మోషేకు ఆజ్ఞా పించాడు. మోషే ఆ విధముగా చేసిన వెంటనే సముద్రము బహు బలముగా తిరిగి పొర్లింది కనుక ఐగుప్తీయులు వెనుకకు వెళ్ళుటకు ప్రయత్నించారు కానీ ప్రభువు సముద్రము మధ్య వారినందరినీ నాశనము చేశాడు. వారిలో ఏ ఒక్కరు కూడా ప్రాణాలతో బయట పడలేదు. దేవుడు వారికి గొప్ప పాఠం నేర్పించాడు. కానీ అది నేర్చుకోవడానికి వారు ఎంతో నష్టపోవలసి వచ్చింది.


**క్షేమముగా ఉన్న ఇశ్రాయేలీయులు**: తమ శత్రువులు నీటిలో మునిగి చనిపోవడం చూసిన ఇశ్రాయేలీయులు ఏమి తలంచి ఉండవచ్చు? దుష్టుడైన ఫరో ఇక తమను శ్రమ పెట్టలేడు దేవుడే గొప్ప అద్భుతములు జరిగించి తమను విడిపించాడు అని వారికి ఖచ్చితముగా తెలుసు కనుక వారెంతో కృతజ్ఞతతో నిండిపోయారు. తమ యెడల దేవుడు చూపిన కృపను, ఆయన గొప్పతనాన్ని కీర్తిస్తూ వారు ఒక స్తుతి గీతాన్ని పాడసాగారు. మోషే అక్క మిర్యాము స్త్రీలందరూ నాట్యము చేయుచుండగా తంబుర వాయించుచు ముందుండి వారిని నడిపించింది. ఇశ్రాయేలీయులు అందరి జీవితాలలో అది ఎంతో సంతోషకరమైన దినము! శత్రువుల చేతి నుండి దేవుడు తమను విడిపించాడు కనుక ఇక మీదట వారికి భయపడవలసిన అవసరం లేదు.


**సందేశము**: ఎన్నడూ జరుగనటువంటి ఒక గొప్ప అద్భుతం దేవుడు జరిగించినట్లు మనము చూశాము. ఫరోను, అతని సైన్యమును నీటిలో ముంచి వేయడం ద్వారా దేవుడు తన మహాశక్తిని కనుపరచాడు. గొప్పగాలి విసర చేసి సముద్రమును రెండు పాయలుగా చేయటం ప్రభువుకు అసాధ్యం కాదు. సమస్తాన్ని ఆయనే సృజించి తన స్వాధీనంలో ఉంచుకొనియున్నాడు.

**అన్వయింపు**: తన మహాశక్తి తో ఎర్ర సముద్రమును రెండుగా విభజించిన దేవుడు అదే రీతిగా మన పాపములను క్షమించిమనలను పూర్తిగా మార్చగలడు. దేవుడు మన జీవితాలలో ఉన్నఎడల మనము భయపడవలసిన అవసరము లేదు. ఆయన ఎల్లప్పుడూ మనతో కూడా ఉండి తప్పక మనలను పరలోకమునకు చేర్చగలడు.

**కంఠతవాక్యము**: ప్రభువా, నా దేవా నీవు అధిక ఘనత వహించిన వాడవు (కీర్తన 104:1)

# ఇశ్రాయేలీయులు ఎర్రసముద్రమును దాటుట





ఇశ్రాయేలీయులు ఎర్రసముద్రమును దాటుట



# పదాలను వెతకండి

| | | | | | | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| ఏ | ఋ | మో | షే | శ | ర | శ | ప | ఆ | ఛ | ఏ | ఏ | శ | త | భి |
| ఛ | త | శ | ర | ప | శ | ఆ | ఆ | శ | ఢ | శ | ర | క్ష | ణ | ర |
| ర | అ | ర | ణ్య | ము | ఏ | త | ర | ఏ | ఏ | ర | థా | లు | ఛ | భ |
| భి | ఋ | య | ఛ | ప | శ | శ | ఆ | మి | ర్యా | ము | మే | భి | య | ఛ |
| శ | ఋ | స్తం | భం | ఘ | ఢ | శ | య | ఘ | ఆ | త | ఘం | ర | ఋ | భ |
| ర | భ | త | ప | ఇ | ఏ | ఢ | భ | స | ము | ద్రం | త | ఋ | ఘ | ఢ |
| త | ఋ | య | య | శ్రా | ఆ | ఏ | త | య | ఋ | ర | గా | లి | భి | ఘ |
| ర | ఆ | ప | త | యే | ఋ | ఢ | శ | ప | ఋ | ప | ప | ఘ | ప | ప |
| ఢ | శ | భి | ప | లు | త | ఏ | భ | భ | ఢ | ఆ | ర | ఏ | ప | త |
| ఛ | ప | ఐ | ని | భ | ఛ | ప | ప | ఛ | ఛ | భ | భ | ఆ | య | ఋ |
| ఢ | భ | గు | ర్గ | ఋ | ఛ | ఏ | ఋ | ఢ | ఋ | త | నీ | భి | ఛ | ర |
| భి | య | ప్తు | మ | భ | శ | ఋ | ఋ | భ | భ | భ | ళ్లు | భి | య | త |
| ప | ఋ | త | ము | ప | త్రు | ప | ఫ | రో | భి | ప | త | శ | త | భ |
| ప | భ | భ | య | ఘ | వు | భి | త | భి | ఛ | ర | ప | భ | ఋ | ఛ |
| ర | భ | త | ఏ | ఘ | ఆ | ఆ | ప | ప | ప | య | ఛ | ర | ఛ | ఢ |

**మీకు ఇవ్వబడిన ఈ పదాలను పైన ఉన్నయాక్టివిటీలో గుర్తించండి.**

1. మోషే
2. ఇశ్రాయేలు
3. ఐగుప్తు
4. ఫరో
5. సముద్రం
6. మేఘం
7. స్తంభం
8. మిర్యాము
9. అరణ్యము
10. రథాలు
11. నిర్గమము
12. రక్షణ
13. శత్రువు
14. నీళ్లు
15. గాలి